@netifocusnews @focustv www.netifocusnews.com

FOCUS TELUGU TV అనునిత్యం - ప్రజాపక్షం

TS-18-0006625

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

ఎడిటర్: యం.తరుణ్ || తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక || శనివారం 20, ఏప్రిల్ 2024 || పేజీలు: 04




## హామీల అమలుకు కట్టుబడే ఉన్నాం

### త్వరలో రుణమాఫీ చేస్తాం

- రుణమాఫీ వంద రోజుల్లో చేస్తాం అనలేదు
- సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తే కేసులే..
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-ఏప్రిల్19:**

రుణమాఫీ వంద రోజుల్లో చేస్తాం అనలేదని.. కానీ రుణమాఫీకి కట్టుబడి ఉన్నాం.. త్వరలోనే రుణమాఫీ చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆర్థిక వెసులుబాటు చూసుకుంటున్నామని తెలిపారు. మేడిగడ్డ కూలింది అంటే.. అది ప్రజల లక్ష కోట్ల సొమ్ము ఉందన్నారు. ప్రజలకు తెలియకూడదా..? దాచి పెట్టడం సరికాదన్నారు. ఫోన్ ట్యాపింగ్ అత్యంత ప్రమాదకరమని, ఆర్థిక ప్రయోజనాల కోసం పౌరుల జీవితల్లోకి చొరబడ్డారని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ లో చాలా మంది బ్లాక్ మెయిల్ చేశారని.. ఫోన్ లు విని బ్లాక్ మెయిల్ చేస్తున్నారు అనేది తప్పు కాదా? అని ప్రశ్నించారు. మిగతా 2లో..





# టచ్ చేస్తే మసే

## నేను హైటెన్షన్ వైర్ లాంటోడిని.. ముట్టుకుంటే షాకే..

- పాలమూరు నుంచి కెసిఆర్ గెలిచినా చేసిందేమీ లేదు
- ప్రాజెక్టులు కట్టకుండా ఎండబెట్టిన ఘనుడు కెసిఆర్
- కాంగ్రెస్‌ను ఓడించేందుకు బిఆర్ఎస్‌తో కలసి బిజెపి కుట్రలు
- ప్రజలను బానిసలు చేసిన గజ్వేల్ దొరలు, గద్వాల గడీల దొరసాని..
- వంశీచంద్ నామినేషన్ ర్యాలీలో సిఎం రేవంత్ విమర్శలు

**నేటి ఫోకస్ న్యూస్, మహబూబ్‌నగర్-ఏప్రిల్19:**

కేసీఆర్‌కు కాలం చెల్లిందని.. కారు షెడ్డుకు పోయిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 20 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు సీఎం రేవంత్ వార్నింగ్ ఇచ్చారు. మా ఎమ్మెల్యేలను కంచె వేసి కాపాడుకుంటాం. ఇక్కడున్నది రేవంత్ రెడ్డి. ఈ సాయంత్రానికి నీ దొడ్లో ఎంతమంది ఎమ్మెల్యేలు ఉంటారో లెక్క పెట్టుకో అని కేసీఆర్‌కి రేవంత్ సవాల్ విసిరారు. మహబూబ్ నగర్‌లో ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డికి మద్దతుగా నిర్వహించిన ర్యాలీలో ఆయన మాట్లాడారు. మా ఎమ్మెల్యేలను ముట్టుకో.. మాడి మసైపోతావు అంటూ హెచ్చరించారు. పార్లమెంటులో నోరు లేకపోయినా పాలమూరులో ఇల్లు లేకపోయినా 2009 లోక్‌సభ ఎన్నికల్లో కేసీఆర్‌ను పాలమూరు మిగతా 2లో..

## బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు అవినీతి పార్టీలే

- అందుకే బిఆర్ఎస్‌ను ప్రజలు ఓడించారు
- కేంద్రంలో వచ్చేది మళ్లీ మోడీ ప్రభుత్వమే
- ఖమ్మం ఎన్నికల ర్యాలీలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్

**నేటి ఫోకస్ న్యూస్, ఖమ్మం-ఏప్రిల్19:**

బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు అవినీతి పార్టీలే అని కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మిగతా 2లో..



## గ్యారంటీలకు సీఎం రేవంతే గ్యారెంటీ

- పేదల కష్టాలు తీర్చే పార్టీ కాంగ్రెస్ మాత్రమే
- రాజ్యాంగాన్ని మార్చే కుట్రలో ఉన్నారు
- మానుకోట సభలో మంత్రి సీతక్క

**నేటి ఫోకస్ న్యూస్, మహబూబాబాద్-ఏప్రిల్19:**

సీఎం రేవంత్ గ్యారంటీలకే గ్యారంటీ అని మంత్రి సీతక్క తెలిపారు. పేదల కష్టాలు తీర్చే పార్టీ కాంగ్రెస్ అని చెప్పారు. మోదీ ప్రభుత్వంలో భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్ర జరుగుతోందని అన్నారు. దీనిని అడ్డుకోవాల్సిన బాధ్యత మనందరిదన్నారు. మహబూబాబాద్ జిల్లాలో జరిగిన మిగతా 2లో..





## ఎర్రకోటపై కాంగ్రెస్ జెండా ఖాయం

- జూన్9న రాహుల్ ప్రధాని కావడం తథ్యం
- కెసిఆర్, మోడీ తెలంగాణను దోచుకున్నారు
- మానుకోటలో కాంగ్రెస్ జెండా ఎగరాలి
- రైతులకు రుణమాఫీ, 500 బోనస్ ఇచ్చి తీరుతాం
- తెలంగాణలో పదేళ్లు కాంగ్రెస్‌దే ప్రభుత్వం
- కెసిఆర్ ఆటలు ఇక సాగనీయం అన్న రేవంత్

**నేటి ఫోకస్ న్యూస్, మహబూబాబాద్-ఏప్రిల్19:**

ఎర్రకోటపై కాంగ్రెస్ జెండా ఎగురుతుందని, రాహుల్‌గాంధీ ప్రధానిగా జూన్ 9న ప్రమాణస్వీకారం చేయడం ఖాయమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధించడం చాలా అవసరమన్నారు. అలాగే ఇచ్చిన హామీ మేరకు రైతులకు ఆగస్ట్ 15లోగా 2 లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించారు. అలాగే 500 రూపాయల బోనస్‌తో ధాన్యం కొనుగోలు చేస్తామని అన్నారు. మిగతా 2లో..



## గెలిపించండి..

- సికింద్రాబాద్ ఎంపీగా మీ నమ్మకాన్ని నిలబెడుతా..
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-ఏప్రిల్19:**

నన్ను గెలిపించండి.. సికింద్రాబాద్ ఎంపీగా మీ నమ్మకాన్ని నిలబెడుతాను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఎన్నికలకు ప్రతిసారి పదవిలో ఉన్న ఐదేళ్ళు ఏం చేశానో ప్రజలకు నివేదిక ఇస్తున్నానని తెలిపారు. తెలంగాణ, సికింద్రాబాద్ అభివృద్ధి కోసం చేసిన పనులను ప్రజలు తెలియజేశానని అన్నారు. కేంద్ర మంత్రిగా నాకు మూడు శాఖలను మిగతా 2లో..

## స్తంభించిన జనజీవనం

- భారీ వర్షానికి దుబాయ్ అతలాకుతలం
- ఎన్నడూ లేనంతగా కుండపోత వర్షం
- వర్షపునీటితో నిండిపోయిన రోడ్లు
- 4రోజులు గడుస్తున్నా దయనీయ పరిస్థితులు



**నేటి ఫోకస్ న్యూస్, దుబాయ్-ఏప్రిల్19:**

గత మంగళవారం కురిసిన భారీ వర్షానికి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అతలాకుతలం అయింది. ఎన్నడూ లేనంతగా కుండపోత వర్షం కురిసింది. ఏడాదిన్నర వర్షమంతా కొన్ని గంటల్లోనే కురిసి దుబాయ్‌ను దడదడలాడించింది. పలుచోట్ల రోడ్లు, ఇళ్లు ఏకమైపోయాయి. మరికొన్ని కోతకు గురయ్యాయి. భారీ నీటి మిగతా 2లో..

## నేత కార్మికులకు ఊరట

- రూ50 కోట్ల బకాయిలు విడుదలకు ప్రభుత్వం ఆదేశం
- అధికారులను ఆదేశించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-ఏప్రిల్19:**

నేత కార్మికులకు చెల్లించాల్సిన బకాయిల్లో రూ.50 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. పెండింగ్‌లో ఉన్న మిగతా బకాయిలను కూడా మిగతా 2లో..



## ఎన్నికల ప్రచారం కోసం బస్సుయాత్ర

- 22నుంచి మే 10వరకు రాష్ట్రంలో ప్రచారం
- ఈసీకి నివేదించిన బీఆర్ఎస్ ప్రతినిధి

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-ఏప్రిల్19:**

లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ అధినేత, కె.చంద్రశేఖర్‌రావు ఈనెల 22 నుంచి మే 10 వరకు రాష్ట్రవ్యాప్తంగా బస్సు యాత్ర నిర్వహించనున్నారు. కెసిఆర్ బస్సు యాత్రకు అనుమతి కోసం బిఆర్ఎస్ అధికార ప్రతినిధి కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి శుక్రవారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్‌ను కలిశారు. ఈ మేరకు బస్సు యాత్ర వివరాలను మిగతా 2లో..

# గెలిపించండి..

(మొదటి పేజీ తరువాయి..)

అప్పుజెప్పారు మోడీ అన్నారు. కేంద్ర మంత్రిగా, పార్టీ అధ్యక్షుడిగా పని చేస్తున్నానని తెలిపారు. 2004 నుంచి నాకు ఓటేసిన వారు తలదించుకునేలా చేయలేదన్నారు. నైతిక విలువలతో పని చేశానని అన్నారు. నన్ను గెలిపించండి.. సికింద్రాబాద్ ఎంపీగా మీ నమ్మకాన్ని నిలబెడుతాను అన్నారు.నేను ఎవరి మీద దౌర్జన్యాలు చేయలేదన్నారు. భూదందాలు చేయలేదు.. కాంట్రాక్టర్లను బెదిరించలేదన్నారు. ఎవరి పైన వివక్ష చూపించలేదు.. కక్ష కట్టలేదన్నారు. పార్టీ ఆదేశానుసారం సికింద్రాబాద్ ఎంపీగా పోటీ చేస్తున్నానని తెలిపారు. తనని ఆశీర్వదించాలని కోరుతున్నానని, నాల్గో సారి రాష్ట్ర అధ్యక్షుడిగా పని చేస్తున్నానని తెలిపారు. తన శ్వాస, నా ఊపిరి పార్టీనే.. పార్టీ లేకపోతే నేను లేనని అన్నారు. అన్ని పార్టీల కంటే ముందే అభ్యర్థులను ప్రకటించాం.. ప్రచారాన్ని స్టార్ట్ చేశామన్నారు. ప్రజల ఆదరణలో కూడా ముందున్నామన్నారు. రాష్ట్రంలో అన్ని పార్టీల కంటే అత్యధిక సీట్లు గెలుస్తున్నామని తెలిపారు.బీఆర్ఎస్ కు డిపాజిట్లు కూడా రావని కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీతోనే మనకు ప్రధాన పోటీ అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదన్నారు. రాహుల్ గాంధీ గ్యారంటీలు ఇవ్వకుండా ఓట్లు ఎలా అడుగుతావు.? అని ప్రశ్నించారు. హామీల పేరుతో కాంగ్రెస్ పార్టీ వెన్నుపోటు పొడిచిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ శకం ముగిసిందన్నారు. బీఆర్ఎస్ కు ఒక సీటు వచ్చినా.. రాకున్నా చేసేదేం లేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ కు మేమే పోటీ, మేమే ప్రత్యామ్నాయమన్నారు.

# నేత కార్మికులకు ఊరట

(మొదటి పేజీ తరువాయి..)

వీలైనంత తొందరలోనే విడుదల చేయాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గత ఏడాది బతుకమ్మ చీరలకు సంబంధించి అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం దాదాపు రూ.351 కోట్ల బిల్లులు చెల్లించకుండా బకాయి పడింది. దీంతో వేలాది కార్మిక కుటుంబాలు ఆందోళనకు గురయ్యాయి.సిరిసిల్లలో కార్మికులు వరుసగా ఆందోళనలు చేయడంతో పాటు బకాయిలను చెల్లించి తమను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్, వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పలుమార్లు అక్కడి కార్మికులు, ఆసాములతో చర్చలు జరిపారు. కార్మికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని బకాయిలు విడుదల చేయాలని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే బకాయిలను విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. ఆర్థిక వెసులుబాటును దృష్టిలో పెట్టుకొని బకాయిలను క్లియర్ చేయాలని చెప్పారు. నేతన్నలు ఇబ్బంది పడకుండా ప్రభుత్వం తగిన చర్యలు చేపడుతుందని, ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించేలా ఏర్పాట్లు చేస్తుందని భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం గడిచిన మూడు నెలల్లో సమగ్ర శిక్షా అభియాన్ యూనిఫాంల తయారీకి సుమారు రూ. 47 కోట్లు అడ్వాన్సుగా చెల్లించింది. నూలు కొనుగోలు, సైజింగ్‌కు రూ. 14 కోట్లు విడుదల చేసింది. వీటితో పాటు గతంలో ఉన్న బకాయిలకు సంబంధించి రూ.50 కోట్లు చెల్లింపునకు సీఎం తీసుకున్న నిర్ణయం నేత పరిశ్రమకు ఊరటనిచ్చినట్లయింది.

# హామీల అమలుకు కట్టుబడి ఉన్నం..

(మొదటి పేజీ తరువాయి..)

పరిశ్రమలకు క్వాలిటీ కరెంట్ ఇస్తున్నామన్నారు. ఎవరికైనా సమస్య వస్తే..నా దృష్టికి తెండి ..పరిష్కారం చేస్తా అన్నారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారు.. అలాంటి వారిపై కేసులు పెడతామన్నారు. సమస్యలు పరిష్కారం చేసే ప్రభుత్వమ్ ఉండదని అంటున్నాడు కేసీఆర్.. లకిందులు తప్పస్సు చేసినా ధోకా లేదన్నారు. %=% ట్యాక్స్.. %దీ% ట్యాక్స్ పై భట్టి మాట్లాడుతూ.. తన లాంటి వాళ్ళు తపనతో రాష్ట్రాన్ని నిర్మించే పనిలో ఉన్నామన్నారు. తన లాంటి వాళ్ళను అడ్డుకోవడానికి కొందరు కుట్ర దారులు %=% ట్యాక్స్.. %దీ% ట్యాక్స్ అని ఆరోపి స్తున్నారని తెలిపారు. %యూఎెష% ని పదేళ్ళలో అసలు పట్టించుకోలేదు.. డిండి.. నక్కల గండి లాంటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు. 10 లక్షల కోట్లు ఇచ్చామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాటలకు బట్టి కౌంటర్ ఇచ్చారు. నిజంగా తెలంగాణ మీద ప్రేమ ఉంటే.. ఖమ్మంలో 2 లక్షల ఎకరాల భూమి ఏపీకి ఇచ్చిందని తెలిపారు. ఆర్డినెన్స్ ఇచ్చి భూములు ఇచ్చేసిందన్నారు. అంబేద్కర్ ప్రాణహిత పూర్తి చేయడానికి 3 వేల ఎకరాలు భూ సేకరణ చేయాల్సి వుండే.. 10 ఏండ్లలో 10 లక్షల కోట్లు కాదు ఇచ్చిందని క్లారిటీ ఇచ్చారు. వాటా గా వచ్చిన డబ్బు 3 లక్షల 70 వేళా 235 కోట్లు అని తెలిపారు. నదిలో నా వాటా ఎంత అనేది తేల్చాలన్నారు. కానీ పదేళ్లు తేల్చలేదని, కేసీఆర్ ఢిల్లీకి వెళ్లినా.. నాజోలికి నువ్వు..నీ జోలికి నేను రాను అని మాట్లాడుకున్నారు తప్పితే.. వాటా కోసం అడగలేదన్నారు. పేదల నుండి తీసుకున్న అసైన్డ్ భూములు వెనక్కి ఇచ్చే ప్లాన్ చేస్తున్నామని భట్టి శుభవార్త చెప్పారు. పాదయాత్రలో హామీల అమలుకు శ్రీకారం చుడతామన్నారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారు.. అలాంటి వారిపై కేసులు పెడతామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఫైర్ అయ్యారు. ప్రజలకు వాస్తవాలు తెలియాలని.. ప్రజలు కూడా సరైన నిర్ణయం తీసుకోవాలి అంటే వాస్తవాలు తెలుసుకోవాలన్నారు. ప్రజలను ఆందోళన కలిగించే ప్రచారం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.7 వేల కోట్ల బ్యాలెన్స్ ఉంది అంటున్నారు బీఆర్ఎస్ వాళ్ళు.. కాని అప్పటికే ఖజానా %-% 3960కోట్లు ఉందని తెలిపారు. రూ. 7 వేళా కోట్లు ఎవరు తిన్నారు.. ఎటు పోయాయి.. ఎవరి అకౌంట్ లోకి పోయాయి ? అని ప్రశ్నించారు. వాస్తవాలు కప్పిపుచ్చి తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. నాలుగు నెలల్లో మేము రూ.26 వేళా కోట్ల అప్పులు కట్టినా మన్నారు. రూ.3927 కోట్ల పవర్ సబ్సిడీ చెల్లించామన్నారు. డైట్.. మధ్యాహ్నం భోజనం నిధులు.. మహిళా సంఘాలకు నిధులు ఇచ్చామన్నారు. ఆర్థిక పరిస్థితిపై చర్చకు నేను సిద్ధమన్నారు. మార్చి నుండి 15673 మెగావాట్ల డిమాండ్ వచ్చిందని, అయినా.. కట్ లేకుండా పవర్ అందించామని క్లారిటీ ఇచ్చామన్నారు. ఏప్రిల్..మే లో కూడా పవర్ డిమాండ్ ఎంత పెరిగినా.. అందుబాటులో ఉంచాం విద్యుత్ అని తెలిపారు. ఎన్టీపీసీ నుండి విద్యుత్జ్ ఉత్పత్తి చేసి వినియోగదారులకు అందిస్తే.. 8 నుండి 9 రూపాయల యూనిట్ ఖర్చు అవుతుందన్నారు. కానీ సోలార్ పవర్ పెడితే.. 5 రూపాయలకే వచ్చే 25 ఏళ్లకు సప్లై చేస్తాం అంటున్నాయని, అధిక రేటు ఎందుకు పెట్టినట్టు అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ వ్యవహారం పైశాచికతత్వం ఉందన్నారు. రూ. 20 కి యూనిట్ విద్యుత్ కొన్నదని అన్నారు. గ్రీన్ పవర్ ని రాష్ట్రానికి తక్కువ ధరకు అందిస్తామన్నారు. ఏడాది కూడా ఉండదు అంటాడు ఒకాయన.. సమస్యలు పరిష్కారం చేసే ప్రభుత్వమ్ ఉండదని అంటున్నాడు కేసీఆర్.. లకిందులు తప్పస్సు చేసినా ధోకా లేదన్నారు. అంబేద్కర్ ప్రాణహిత పూర్తి చేయడానికి 3 వేల ఎకరాలు భూ సేకరణ చేయాల్సి వుండే.. 10 ఏండ్లలో 10 లక్షల కోట్లు కాదు ఇచ్చిందని క్లారిటీ ఇచ్చారు. వాటా గా వచ్చిన డబ్బు 3 లక్షల 70 వేళా 235 కోట్లు అని తెలిపారు. నదిలో నా వాటా ఎంత అనేది తేల్చాలన్నారు. కానీ పదేళ్లు తేల్చలేదని, కేసీఆర్ ఢిల్లీకి వెళ్లినా.. నాజోలికి నువ్వు..నీ జోలికి నేను రాను అని మాట్లాడుకున్నారు తప్పితే.. వాటా కోసం అడగలేదన్నారు. పేదల నుండి తీసుకున్న అసైన్డ్ భూములు వెనక్కి ఇచ్చే ప్లాన్ చేస్తున్నామని భట్టి శుభవార్త చెప్పారు. పాదయాత్రలో హామీల అమలుకు శ్రీకారం చుడతామన్నారు. రుణమాఫీ వంద రోజుల్లో చేస్తాం అనలేదని.. కానీ రుణమాఫీకి కట్టుబడి ఉన్నాం.. త్వరలోనే రుణమాఫీ చేస్తామన్నారు. ఆర్థిక వెసులుబాటు చూసుకుంటున్నామని తెలిపారు.

# టచ్ చేస్తే మసే..



(మొదటి పేజీ తరువాయి..)

ప్రజలు గెలిపించారని చెప్పారు. కృష్ణానది పక్కనే ప్రవహిస్తున్న పాలమూరులో ఎందుకు ప్రాజెక్టులు కట్టలేదని ప్రశ్నించారు. విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో సహకరించలేదన్నారు. పరిశ్రమలను జిల్లాకు తీసుకురాలేదని కానీ మళ్లీ కేసీఆర్ ఓట్లు అడుగుతున్నారని మండిపడ్డారు. ఎంపీ శ్రీనివాస్ రెడ్డి పార్లమెంట్‌లో పాలమూరు గురించి ఏనాడు మాట్లాడలేదన్నారు. ప్రజలు కారును బొంద తీసి పాతి పెట్టారని ఎద్దేవా చేశారు. కారును తూకం పెట్టి అమ్ముడేనని సెటైర్లు గుప్పించారు. రేవంత్ రెడ్డి హై టెన్షన్ వైర్ అని చెప్పారు. ఎమ్మెల్యేలను కంచె వేసి కాపాడుకుంటానని స్పష్టం చేశారు. ఇది ఆడబిడ్డల ప్రభుత్వమని.. స్వయం సహాయక బృందాలతో మహిళా సంఘాలను ఆదుకున్నామని తెలిపారు.కేసీఆర్ ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వకపోయినా తాము అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో 30 వేల ఉద్యోగాలు ఇచ్చామని స్పష్టంచేశారు. కేంద్రం నుంచి రూ.30 వేల కోట్లు రాబట్టి పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేస్తామన్నారు. గజ్వేల్ దొరలు – గద్వాల గడీల దొరసాని ప్రజలను బానిసల్లాగా మార్చుకున్నారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పాలనలో పాలమూరుకి మంత్రి పదవి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. పాలమూరుకి ఇప్పుడు సువర్ణ అవకాశమొచ్చిందని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ సాధించే బాధ్యత తమదని తెలిపారు. మీ బిడ్డగా అడుగుతున్న...ఒక్కసారి పాలమూరులోని రెండు పార్లమెంటు స్థానాలను గెలిపించాలని కోరారు. బీజేపీ నేత డీకే అరుణ మోదీ పార్టీలో ఉందన్నారు. పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదా ఎందుకు తేలేకపోయిందని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మీద శాపనార్థాలు పెడుతున్నారని మండిపడ్డారు. 100 రోజులు కాకమునుపే ప్రభుత్వాన్ని కులదోయాలని బీఆర్ఎస్, బీజేపీ నేతలు కుట్రలు చేస్తున్నారని విరుచుకుపడ్డారు. పదేళ్లు రాష్ట్రంలో కేసీఆర్, కేంద్రంలో మోదీ పాలమూరుకు చేసిందేమీ లేదన్నారు. నాడు పలుగు, పారాబట్టి పాలమూరు నుంచి వలసలు పోయేవారని చెప్పారు. నేడు అదే పాలమూరు బిడ్డ నాయకుడై దేశం నలుమూలలు తిరిగి పాలమూరు ప్రతిష్ఠ పెంచారని అన్నారు. వంశీ చంద్ రెడ్డి ని, మల్లు రవిని లక్ష మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో 14 ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్‌ని గెలిపించాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు.

పాలమూరు కోసం అనేక ప్రాజెక్టులు చేపట్టాం. పదేళ్లుగా ఈ జిల్లాను ఎడారిగా మార్చారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా తెచ్చారా? పార్లమెంటులో నిద్రపోవడానికా భారాసకు ఓటు వేయాలని రేవంత్ ప్రశ్నించారు. పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేసిందని ప్రశ్నించారు. పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా తెచ్చారా అని ప్రశ్నించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి కేవలం మూడునెలలు మాత్రమే అయ్యిందని, పిట్టల దొరకు తాతయ్యగా కేసీఆర్ తయారయ్యారని విమర్శించారు. పాలమూరుకు కేసీఆర్ చేసిందేమీ లేదన్నారు. పనిలోపనిగా బీజేపీ అభ్యర్థి డీకే అరుణపైనా విరుచుకుపడ్డారు. పదేళ్లలో కేంద్రంలో ఉన్న బీజేపీ తెలంగాణకు ఏం చేసిందని ప్రశ్నించారు. ఢిల్లీలో మోడీ, గల్లీలో కేసీఆర్ పాలనను చూశామన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటయ్యాయని, తమను ఓడించేందుకు ప్లాన్ చేస్తున్నారని ఆరోపించారు. లక్ష మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. ఎంపీ ఎన్నికల్లో పాలమూరులో కాంగ్రెస్ జెండా ఎగురుతుందని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గతంలో కేసీఆర్ పాలమూరు నుంచి గెలిచి చేసిందేమి లేదని విమర్శించారు. పాలమూరును కేసీఆర్ నిర్లక్ష్యం చేశాడని... పాలమూరు లిఫ్ట్ ను కూడా పూర్తి చేయలేదన్నారు. గతంలో పాలమూరుకు మంత్రి పదవులు కూడా దక్కలేదని.. డీకే అరుణ కూడా ఈ ప్రాంతానికి చేసిందేమీ లేదని విమర్శించారు. పాలమూరు అభివృద్ధి కావలంటే 2 ఎంపీ సీట్లలో కాంగ్రెస్ గెలిపించాలని కోరారు సీఎం రేవంత్. వంశీచంద్ రెడ్డిని లక్ష మెజార్టీతో గెలిపించాలన్నారు.

## గ్యారంటీలకు సీఎం
# రేవంతే గ్యారెంటీ

(మొదటి పేజీ తరువాయి..)

కాంగ్రెస్ 'జన జాతర' భారీ బహిరంగ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు హాజరయ్యారు. రేవంత్ వేదికపైకి వచ్చే క్రమంలో పెద్ద పెట్టున నినాదాలతో సభ మార్మోగింది. సీతక్క ప్రసంగానికి రాగానే ఈలలు, కేకలతో సభ హోరెత్తింది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ...ఈ ఎన్నికలు రెండు సిద్ధాంతాల మధ్య జరుగుతున్నాయని చెప్పారు. గాడ్సే-గాంధీ సిద్ధాంతాల మధ్య జరుగుతున్న ఎన్నికల్లో నేటి గాంధీ రాహుల్ గాంధీకే ఓటు వేయాలని పిలుపునిచ్చారు. దేవుడికి భక్తుడికి అనుసంధానంగా ఉండే అగర్ బత్తిపైనా మోదీ పన్నులు వేశారని మండిపడ్డారు.గాంధీ కుటుంబానికి లోక్‌సభ ఎన్నికల్లో ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు.బలరాంనాయక్ గెలిస్తే కేంద్రమంత్రి కావడం ఖాయమని మంత్రి సీతక్క జోస్యం చెప్పారు. 100 రోజుల్లోనే తెలంగాణ పాలనను ఇతర రాష్ట్రాల ప్రజలు కోరుకుంటున్నారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సీఎం పదవి కోసం బీఆర్ఎస్, బీజేపీ గోతికాడ నక్కలా కాచుకొని ఉన్నాయని.. ఆ గోతిలో వారే పడిపోవడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించి రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమని జోస్యం చెప్పారు. వరంగల్ మిరపకాయ అంటే ఎంటో రేవంత్ రెడ్డికి తెలుసునని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సమయం వచ్చినప్పుడు అది ఎక్కడ పెట్టాలో రేవంత్ రెడ్డికి తెలుసునని హెచ్చరించారు. కేసీఆర్ జాగ్రత్తా... రేవంత్‌ను లిల్లిపుట్‌తో పోలుస్తావా అని వార్నింగ్ ఇచ్చారు. బీజేపీ, బీఆర్ఎస్‌కు దమ్ముంటే గతంలో మీరు గెలిచిన 4సీట్లు గెలిచి చూపించాలని సవాల్ విసిరారు.

# ఎర్రకోటపై కాంగ్రెస్ జెండా ఖాయం

(మొదటి పేజీ తరువాయి..)

శుక్రవారం సాయంత్రం మహబూబాబాద్‌లో నిర్వహించిన కాంగ్రెస్ జనజాతర సభలో సీఎం రేవంత్ ప్రసంగించారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఐదు అమలు చేశామని అన్నారు. మీరు ఓటేస్తే కాంగ్రెస్ ఎంపిగా బలరామ్ నాయక్ గెలిచి రాహుల్ ప్రధానిగా అయ్యేందుకు తోడ్పడుతాడని అన్నారు. విభజన చట్టం ప్రకారం.. రాష్ట్రానికి ప్రకటించిన హామీలను భాజపా సర్కారు నెరవేర్చలేదన్నారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ఎందుకివ్వలేదని ప్రశ్నించారు. కాజీపేటకు రావాల్సిన కోచ్ ఫ్యాక్టరీని మోదీ.. లాతూర్‌కు తరలించుకుపోయారని ధ్వజమెత్తారు. ఇలాంటి వాళ్లను లాత్ తన్నాలని అన్నారు. మొన్నటి ఎన్నికల్లో కేడీని బండకేసి కొట్టారని, ఈ ఎన్నికల్లో మోడీని కొట్టాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉంటుందని, తమను ఎవ్వరూ ఏమీ చేయలేరని అన్నారు. మానుకోటలో అత్యధిక మెజార్టీ ఇవ్వాలని కోరారు. మానుకోట కాంగ్రెస్ పార్టీకి ఎప్పటికీ కంచుకోట. ఎంపీ ఎన్నికల్లోనూ సీపీఐ, సీపీఎం, జనసమితి పార్టీల మద్దతు తీసుకున్నాం. అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్‌ను బండకేసి కొట్టారు. రాష్ట్రానికి అన్యాయం చేసిన మోదీని కూడా గద్దె దించాలి. రాష్ట్రంలో కేసీఆర్ దోపిడీకి దిల్లీలో మోదీ సహకరించారు. కాళేశ్వరంలో రూ.లక్ష కోట్ల దోపిడీ జరిగినా మోదీ చూస్తూ కూర్చున్నారు. అధికారంలోకి వచ్చిన పదేళ్ల తర్వాత మోదీ ప్రభుత్వం రాష్ట్రానికి గిరిజన యూనివర్సిటీ ప్రకటించింది. తెలంగాణ ఏర్పాటును ప్రధాని మోదీ ఎన్నోసార్లు అవమానించారు. రాష్ట్ర ఏర్పాటు చెల్లదని పార్లమెంట్ సాక్షిగా అన్నారు. రాష్ట్ర ఏర్పాటునే ప్రశ్నించిన భాజపాకి ఎందుకు ఓటు వేయాలన్నారు. కుంభమేళాకు రూ.వేల కోట్లు ఖర్చు చేసిన మోదీ సర్కార్.. మేడారం జాతరకు రూ.3 కోట్లు మాత్రమే ఇచ్చింది. భారాస- భాజపా కుమ్మక్కయ్యాయి. కవిత బెయిల్ కోసం మోదీతో కేసీఆర్ చేతులు కలిపారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఆయన కాళ్లదగ్గర కేసీఆర్ తాకట్టు పెట్టారు. 42 ఎంపీ సీట్లు ఉన్న తెలుగు రాష్ట్రాలకు ఒకే ఒక్క కేంద్ర మంత్రి పదవి ఇచ్చారు. తెలంగాణ ఇస్తే.. ఏపీలో పార్టీకి నష్టమని తెలిసి కూడా సోనియాగాంధీ రాష్ట్రం ఇచ్చారు. కొన్ని నెలలపాటు మణిపుర్ మండిపోతుంటే మోదీ అటువైపు కూడా వెళ్లలేదు. రాహుల్ మాత్రం మణిపుర్ వెళ్లి అందరితో మాట్లాడారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానన్న మోదీ.. ఖర్చులు మాత్రమే రెట్టింపు చేశారని సీఎం విమర్శించారు. వచ్చే పదేళ్లపాటు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటుందని, ఇచ్చిన హామీలు నెరవేర్చి ప్రజాపాలన అందిస్తామని రేవంత్ పునరుద్ఘాటించారు. ఈ సభలో కేసీఆర్, మోదీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. దిగిపో దిగిపో అంటున్నావ్... ఉత్తగ వచ్చామా బిడ్డా అని కేసీఆర్‌కు రేవంత్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. మరో పదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని జోస్యం చెప్పారు. ఆగష్టు 15వ తేదీలోగా రైతులకు రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేస్తామని స్పష్టం చేశారు. రైతులకు రూ. 500 బోనస్ ఇస్తామని హామీ ఇచ్చారు. 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో మహబూబాబాద్ ప్రాంతం విధ్వంసమైందని దుయ్యబట్టారు. తండ్రి రెడ్యానాయక్‌ను ఇంటికి పంపినట్టే బిడ్డ మాలోతు కవితను కూడా ఇంటికి పంపాలని రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ ప్రాంత ప్రజలను ఓటు అడిగే హక్కు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకి లేదని చెప్పారు. తల్లిని చంపి బిడ్డను ఇచ్చారని మోదీ తెలంగాణను అవమాన పరిచారని ధ్వజమెత్తారు. అప్పుడు పార్లమెంట్‌లోతానే ప్రత్యక్ష సాక్షినని గుర్తుచేశారు. మేడారం మహాజాతరకు జాతీయ గుర్తింపు ఇవ్వబోమని చెప్పిన బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి ఓట్లు అడగడానికి సిగ్గు లేదా అని ప్రశ్నించారు. కేసీఆర్ ఢిల్లీలో రైతులను మోదీ ప్రభుత్వం కాల్చి చంపిందని ఆరోపించారు. 100రోజుల్లో ఐదు గ్యారంటీలు అమలు చేశామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. మంత్రులు సీతక్క, పొంగులేటి, తుమ్మల మాట్లాడుతూ కాంగ్రెస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. రాష్ట్రాన్ని దోచుకుని కుటుంబ పాలనకు శ్రీకారం చుట్టిన బిఆర్ఎస్‌ను పార్లమెంట్ ఎన్నికల్లోనూ బొందపెట్టాలన్నారు. వరంగల్ కారం రుచి కెసిఆర్‌కు చూపాలని పొంగులేటి అన్నారు.

## బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు
# అవినీతి పార్టీలే

(మొదటి పేజీ తరువాయి..)

ఆరోపించారు. మోదీ ప్రభుత్వం మాటలు ప్రభుత్వం కాదని.. చేతల ప్రభుత్వమని స్పష్టం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతోంది తెలంగాణ బీజేపీ. జాతీయ పెద్దలతో ఎన్నికల ప్రచారం నిర్వహించేలా ప్రణాళిక రూపొందించింది. ఇందులో భాగంగానే ఖమ్మం జిల్లాలో నిర్వహించిన రోడ్‌షోలో కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాల్గొన్నారు. బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు విజయాన్ని కాంక్షిస్తూ ఎన్నికల ప్రచారంలో రాజ్ నాథ్ సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పాటు కోసం, అభివృద్ధి కోసం ప్రజలు ఆశించారని.. బీఆర్ఎస్ అవినీతి ప్రభుత్వాన్ని ప్రజలు తరిమికొట్టారన్నారు. బిజెపి ఎన్నో సాహసోపేత నిర్ణయాలు తీసుకుందని అన్నారు. జమ్ము కాశ్మీర్ 370 ఆర్టికల్ లాంటి కీలకమైన నిర్ణయాలు తీసుకున్నామని చెప్పారు. బీజేపీ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా అయోధ్యలో రామ మందిరం ఏర్పాటు చేశామని చెప్పారు. త్రిపుల్ తలాక్ ఎత్తేశామని... మహిళలకు గౌరవం ఉండాలని చట్టాలు చేశామన్నారు. మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఉమ్మడి పౌర చట్టం తీసుకుని వస్తామని హామీ ఇచ్చారు. మళ్ళీ మోదీ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతలు నెహ్రూ, ఇందిరమ్మ, రాజీవ్ గాంధీ పేదరికం పోగడుతాం అన్నారని... దేశంలో పేదరికం పెరిగిందన్నారు. మోదీ అధికారంలోకి వచ్చిన తరువాత పేదరికం పోయిందని అన్నారు. ప్రపంచ దేశాలు భారత్ ఏం చేయబోతుందని చూస్తున్నాయని... అంతటి గౌరవాన్ని మోది హయాంలో వచ్చిందని వెల్లడించారు. ఆర్థిక స్థితిలో 11వ స్థానం నుంచి ఇప్పుడు 5 వ స్థానంలో ఉందన్నారు. గత రెండు సంవత్సరాలుగా ఉక్రెయిన్, రష్యా యుద్ధం జరుగుతోందని... మోదీఅక్కడి తెలుగు వారిని కాపాడారన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకంలో 70 సంవత్సరాలు దాటిన వారికి 5లక్షల రూపాయల ఉచిత వైద్యం అందించామన్నారు. బీజేపీని గెలిపించాలని కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ కోరారు.

## ఎన్నికల ప్రచారం కోసం
# బస్సుయాత్ర

(మొదటి పేజీ తరువాయి..)

వికాస్ రాజ్‌కు వాసుదేవా రెడ్డి అందజేశారు. కెసిఆర్ యాత్రకు తగిన భద్రత కల్పించాలని సిఇఒను కోరారు. యాత్రకు పోలీసుల సహకారం అందించేలా చూడాలని కోరారు. సమస్యాత్మక ప్రాంతాల్లో అవసరమైతే కేంద్ర బలగాలను మోహరించి ఎన్నికలు పారదర్శకంగా ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని వికాస్ రాజ్‌ను కోరినట్లు వాసుదేవరెడ్డి తెలిపారు. ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంతంగా జరిగేలా చూడాలని వాసుదేవా రెడ్డి సిఇఒను కోరారు. బస్సు యాత్ర ద్వారా ప్రజలకు కెసిఆర్ భరోసా కల్పిస్తారన్నారు. పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేక పోయిందని వాసుదేవరెడ్డి ఆరోపించారు. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాల వైఫల్యాలే ప్రధాన అస్త్రాలుగా బిఆర్ఎస్ లోక్‌సభ ఎన్నికల ప్రచారం చేపట్టనుంది. ఇదే సమయంలో పదేళ్ల బిఆర్ఎస్ హయాంలో రాష్ట్రంలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల లబ్దిని వివరించేందుకు సిద్ధమైంది. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని పదేళ్ల తమ పాలనలో తీసుకున్న చర్యలను వివరిస్తూ, ప్రజల్లోకి వెళ్లేలా ప్రచార కార్యక్రమాలను బిఆర్ఎస్ సిద్ధం చేస్తోంది.

# స్తంభించిన జనజీవనం

(మొదటి పేజీ తరువాయి..)

ప్రవాహానికి కార్లు, బైకులు, వస్తువులు కొట్టుకుపోయాయి. దాదాపు నాలుగు రోజులు గడుస్తున్నా.. ఇప్పటికీ పరిస్థితులు చక్కబడలేదు. ఓ వైపు అధికారులు.. సహాయ బృందాలు పని చేస్తున్నా.. వర్షపు నీరు ఇంకా రోడ్లు, ఇళ్ల మధ్య నిలిచిపోయి ఉన్నాయి. దీంతో ప్రజలు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీస అవసరాలు తీరక అల్లాడిపోతున్నారు. ఇంట్లో నుంచి బయటకు వచ్చే పరిస్థితులు లేవంటూ పలువురు సోషల్ మీడియా వేదికగా పరిస్థితులను కళ్లకు కట్టినట్లుగా వీడియోలు పెడుతున్నారు. అంటే వర్షం ఎంతగా కురిసిందో దీని బట్టి చెప్పొచ్చు.ఏప్రిల్ 15 సోమవారం అర్ధరాత్రి నుంచి మంగళవారం వరకు ఏకధాటిగా వర్షం కురిసింది. మొదట చినుకులతో నెమ్మదిగా ప్రారంభమై.. అనంతరం ఒక్కసారిగా తీవ్ర ప్రభావం చూపించింది. విపరీతంగా వర్షం కురిసింది. 1949 తర్వాత అంతటి వర్షం కురవడం మళ్లీ ఇదే కావడం విశేషం. ఇక వర్షపునీరు అపార్ట్‌మెంట్ల కింద నిలిచిపోవడంతో కార్లు వెళ్లే పరిస్థితులు లేవు. దీంతో ఉద్యోగులంతా ఇళ్లకే పరిమితమైపోయారు. మరోవైపు వర్షపునీరు బయటకు పంపేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఇదిలా ఉంటే పలు కార్యాలయాలు, స్కూళ్లకు సెలవులు ప్రకటించాయి.ఇక భారీ వర్షానికి దుబాయ్ అంతర్జాతీయ విమానాశ్రయం వర్షపునీటితో నిండిపోయింది. దీంతో ఆయా దేశాలకు చెందిన విమాన సర్వీస్‌లన్నీ నిలిచిపోయాయి. మరోవైపు అధికారులు వేగంగా పరిస్థితులను చక్కదిద్దేందుకు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు చాలా ప్రాంతాల్లో ఇప్పటికీ విద్యుత్ సరఫరా పునరుద్ధరించబడలేదు. దీంతో చీకట్లోనే ప్రజలు మగ్గుతున్నారు. విద్యుత్ అధికారులు కూడా విద్యుత్ లైన్లను సరి చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఈ ఏడాది సహజంగానే వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.


# తొలి విడత పోలింగ్ ప్రశాంతం

- చిన్నచిన్న ఘర్షణలు మినహా ప్రశాంతంగా పోలింగ్
- 102 లోక్‌సభ స్థానాలలో పోలింగ్
- 21 రాష్ట్రాల్లో 59.71 శాతం పోలింగ్ నమోదు
- ఓటేసిన హీరోలు, రాజకీయ నేతలు, ప్రముఖులు
- భారీగా ఏర్పాట్లు చేసిన ఎన్నికల సంఘం
- తమిళనాడులో స్టాలిన్ సహా ప్రముఖుల ఓటు
- రాజస్థాన్‌లో ఓటేసిన సిఎం భజన్‌లాల్ శర్మ
- మధ్యప్రదేశ్‌లో ఓట్ వేసిన కమల్‌నాథ్
- మణిపూర్ పోలింగ్‌లో ఊహించని సంఘటన
- పోలింగ్ బూత్ వద్ద దుండగులు తుపాకులతో కాల్పులు
- ప్రాణ భయంతో పరుగులు తీసిన ఓటర్లు
- నాగాలాండ్‌లో ఆరు జిల్లాల్లో జీరో పోలింగ్









**నేటి ఫోకస్ న్యూస్, న్యూఢిల్లీ-ఏప్రిల్19:**

దేశవ్యాప్తంగా తొలి విడత పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. అక్కడక్కడ చిన్న చిన్న ఘర్షణలు మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. 102 లోక్ సభ స్థానాలకు గాను నిర్వహించిన తొలి దశ పోలింగ్ సాయంత్ర 6 గంటలకు ముగిసింది. 21 రాష్ట్రాల్లో, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఈ ఎన్నికలు నిర్వహించారు. అయితే ఈ ఎన్నికల్లో మొత్తం 21 రాష్ట్రాల్లో 59.71 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. పశ్చిమబెంగాల్ లో అత్యధికంగా 77.57 శాతం పోలింగ్ నమోదైనట్లు రిటర్నింగ్ అధికారులు ప్రకటించారు. బీహార్ లో అత్యల్పంగా 46.32 శాతం పోలింగ్ నమోదైంది. అయితే ఈ తొలి విడతలో గతంలో కంటే ఎక్కువగానే పోలింగ్ శాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఎన్నికల్లో 8 మంది మంత్రులు, 2 మాజీ ముఖ్యమంత్రులు, ఒక మాజీ గవర్నర్ పోటీలో ఉన్నారు. మొత్తం 1625 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా.. 16.63 కోట్ల మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. 1625 మందిలో 1491 మంది పురుషులుండగా..134 మంది మహిళలున్నారు.

ఇక ఓటర్లలో 8.4 కోట్ల మంది పురుషులు, 8.23 కోట్లమంది మహిళలు ఉండగా.. 11,371 మంది ట్రాన్స్ జెండర్లున్నట్లు ఈసీ వివరించింది. వీరిలో 35.67 లక్షలమంది ఓటర్లు తొలిసారిగా ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. 14.14 లక్షల మంది 85 ఏళ్లు దాటిన వృద్ధులు ఉన్నారని, 13.89 లక్షల మంది దివ్యాంగులు ఉన్నారని.. ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద ఓటు హక్కును వినియోగించుకునే వృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. ఆయా రాష్ట్రాల్లో పోలింగ్ కై ఈసీ 87 వేల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. 18 లక్షల మంది సిబ్బంది ఎన్నికల విధులకు హాజరయ్యారు. ఉదయం 7 గంటలకు మొదలయ్యే పోలింగ్ సాయంత్రం 6 గంటలకు ముగియనుండగా.. సమస్యాత్మకమైన ప్రాంతాలు, కొండ ప్రాంతాల్లో సాయంత్రం 5 గంటలకే పోలింగ్ పూర్తికానుంది. ఓటర్లు ఓటుహక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాల వద్దకు చేరుకుంటున్నారు. ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. మహారాష్ట్రలోని నాగపూర్ లో ఉన్న పోలింగ్ బూత్ కు చేరుకున్న ఆయన ఓటు వేసి.. మీడియాతో మాట్లాడారు. “ఓటు వేయడం మన విధి, హక్కు కూడా. ఓటింగ్ ద్వారా వచ్చే ఐదేళ్లపాటు మన దేశ భవిష్యత్తును నిర్ణయిస్తాం అందుకే అందరూ ఓటు వేయాలి. ఈరోజు నేను చేసిన మొదటి పని ఓటు వేయడమే” అని మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లోని పోలింగ్ బూత్‌లో ఓటు వేసిన తర్వాత %=నూ% చీఫ్ మోహన్ భగవత్ అన్నారు. ఆయా రాష్ట్రాలలో జరుగుతున్న తొలివిడత లోక్ సభ ఎన్నికలలో సినీ, రాజకీయ ప్రముఖులు తమ ఓటుహక్కును వినియోగించుకుని.. ఓటు అనే అస్త్రంతో మీ నాయకుడిని ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ చెన్నైలో ఓటేశారు. పళనిస్వామి సేలంలో ఓటుహక్కును వినియోగించుకున్నారు. అలాగే తమిళనాడు మాజీ సీఎం రామాంతపురంలో ఓటు వేయగా.. సూపర్ స్టార్ రజినీకాంత్, కమల్ హాసన్, శివకార్తికేయన్ చెన్నైలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాంగ్రెస్ నేత చిదంబరం శివగంగలో, తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలై ఉత్తుపట్టిలో, మాజీ గవర్నర్ తమిళిసై సాలిగ్రామంలో, నటుడు అజిత్ కుమార్, ధనుష్, ప్రభు గణేశన్ చెన్నైలో ఓటేశారు. రాజస్థాన్ సీఎం భజన్ లాల్ శర్మ జయపురలో ఓటుహక్కును వినియోగించుకున్నారు. సద్గురు జగ్గీ వాసుదేవ్ కోయంబత్తూరులో, బాబా రాందేవ్, ఆచార్య బాలకృష్ణ హరిద్వార్ లో ఓటేశారు.

సీఎం స్టాలిన్, తమిళనాడు సౌత్‌లో తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై, సేలంలో పళనిస్వామి, కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి పి చిదంబరం శివగంగ పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. మాజీ ఆర్థిక మంత్రి పన్నీర్ సెల్వం, తమిళనాడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలైతో పాటు పలువురు ప్రముఖులు ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. సినీ రంగానికి చెందిన ప్రముఖులు కూడా ఓటు వేశారు. రజినీకాంత్, కుష్బూ, కార్తీక్, అజిత్, శివకార్తీకేయన్ ఉదయాన్నే వచ్చి తమ ఓటు వేశారు. గత ఎన్నికలకు ఈ ఎన్నికలకు చాలా తేడాలు ఉన్నాయి. ప్రస్తుతం తమిళనాడులో త్రిముఖపోరు నెలకొంది. డీఎంకే, ఏడీఎంకే, బీజేపీ కూటముల మధ్య హోరా హోరీ పోరు కొనసాగుతోంది. రాజస్తాన్‌లోనూ పోలింగ్ ప్రశాంతంగా మొదలయ్యింది. ఉదయం 7 గంటలకే పోలింగ్ పక్రియను ప్రారంభించారు ఎన్నికల అధికారులు. ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఓటర్లు క్యూ లైన్లలో నిల్చున్నారు. రాజస్తాన్ సీఎం భజనలాల్ శర్మ తనకు కేటాయించిన పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇక మధ్యప్రదేశ్‌లో కూడా లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ పర్వం కొనసాగుతోంది. మాజీ సీఎం కమల్‌నాథ్ ఓటు హక్కు వినియోగించుకోగా ఆయన కుమారుడు, కాంగ్రెస్ నేత నకుల్ నాథ్ చింద్వారా లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. చింద్వారాలో పోలింగ్ కొనసాగుతోంది. తీవ్రమైన ఎండల నేపథ్యంలో ఉదయాన్నే వచ్చి ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు ఓటర్లు. నాగ్‌పూర్‌లో ప్రపంచంలోనే అత్యంత పొట్టి మహిళ జ్యోతి ఆమ్గే ఓటు హక్కు వినియోగించుకున్నారు. సాధారణ పౌరులతో పాటు సినీనటులు, రాజకీయ నాయకులు, ప్రముఖులు తమ ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు. ఈ క్రమంలో ప్రపంచంలోనే అత్యంత పొట్టి మహిళ జ్యోతి ఆమ్గే నాగ్‌పూర్‌లో ఓటు వేసారు. కుటుంబ సభ్యులతో కలిసి పోలింగ్ కేంద్రానికి వచ్చిన జ్యోతి.. అందరితో పాటు క్యూలైన్‌లో నిల్చొని ఓటు హక్కు వినియోగించుకున్నారు. ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని జ్యోతి అన్నారు. దేశ పౌరులుగా ఓటు వేయడం అందరి బాధ్యత అని చెప్పారు. తనతో పాటు తన కుటుంబ సభ్యులంతా ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. తాను చదువుకున్న స్కూల్‌లోనే ఓటు వేశానని అన్నారు జ్యోతి. 102 లోక్‌సభ స్థానాలతో పాటు అరుణాచల్ ప్రదేశ్, సిక్కింలోని శాసనసభ స్థానాల్లోనూ ఎన్నికలు జరుగుతున్నాయి. 21 రాష్ట్రాల్లో ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ ప్రారంభమవగా..ప్రముఖులు ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు. సాధారణ వ్యక్తులతో పాటుగా క్యూ లైన్లలో నిల్చొని ఓటు వేస్తున్నారు. కాగా, తొలి విడత ఎన్నికల్లో 1625 మంది అభ్యర్థులు బరిలో దిగగా.. వీరిలో 1491 మంది పురుషులు, 134 మంది మహిళా అభ్యర్థులు ఉన్నారు. మొత్తం 16.63 కోట్ల మంది ఓటర్లు వీరి భవితవ్యాన్ని తేల్చనున్నారు. అయితే అన్ని ప్రాంతాల్లో సవ్యంగానే ఓటింగ్ జరుగుతుండగా మణిపూర్ లో ఊహించని సంఘటన చోటుచేసుకుంది. థమన్‌పోక్పిలోని పోలింగ్ బూత్ వద్ద కొందరు దుండగులు తుపాకులతో కాల్పులకు పాల్పడ్డారు. దీంతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ ఓటర్లు ప్రాణ భయంతో పరుగులు తీశారు. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది. ఎలాంటి ప్రాణ నష్టం సంభవించలేదు..

ఈ మేరకు తొలి దశ ఎన్నికల్లో మణిపూర్‌లోని 2 నియోజకవర్గాలకు పోలింగ్ నిర్వహించారు అధికారులు. ఇన్నర్ మణిపూర్, ఔటర్ మణిపూర్ నియోజకవర్గాల్లో ఉదయం 7 గంటలకే ఓటింగ్ మొదలైంది. పోలింగ్ కేంద్రాల వద్దకు ఓటర్లు భారీగానే తరలివచ్చారు. ఈ నేపథ్యంలో మొయిరాంగ్ సెగ్మెంట్‌లోని థమన్‌పోక్పిలో గల పోలింగ్ స్టేషన్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తులు తుపాకుల కాల్పులకు పాల్పడటం కలకలం రేపింది. కొందరు దుండగులు పలు రౌండ్లు కాల్పులు జరిపగా.. స్థానికులు వీడియో తీసి నెట్టింట పోస్ట్ చేశారు. ఈ ఘటనతో స్థానికులు భయాందోళనకు గురై పోలింగ్ బూత్ నుంచి పరుగులు తీశారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం సంభవించలేదు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకొని పోలింగ్ కేంద్రం వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. కాల్పులకు పాల్పడిన వారికోసం సమీపంలో గాలిస్తున్నారు. లోక్‌సభ ఎన్నికల పోలింగ్ సందర్భంగా నాగాలాండ్‌లో అరుదైన రికార్డు నెలకొంది. రాష్ట్రంలో ఉన్న ఒకే ఒక ఎంపీ సీటుకు శుక్రవారం నాడు పోలింగ్ జరిగింది. అయితే, ఈ పోలింగ్‌కు ఆరు జిల్లాల ప్రజలు దూరంగా ఉన్నారు. ఈ ఆరు జిల్లాల్లో ఉన్న నాలుగు లక్షల ఓటర్లలో ఒక్కరంటే ఒక్కరు కూడా ఒంటి గంట వరకు ఓటు వేసేందుకు రాకపోవడం గమనార్హం. ఆరు జిల్లాలు కలిపి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయాలన్న తమ డిమాండ్‌ను పరిష్కరించకపోవడం వల్లే ఈ రోజు జరిగే ఓటింగ్‌కు దూరంగా ఉండాలని ది ఈస్టర్న్ నాగాలాండ్ పీపుల్స్ ఆర్గనైజేషన్ పిలుపునిచ్చింది. ఈ పిలుపుతో ఆ ఆరు జిల్లాలోని ప్రజలు ఎవరు కూడా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు రాలేదు. ఇక, ఈ ఆరు జిల్లాల్లో ఈఎన్‌పీవో పబ్లిక్ ఎమర్జెన్సీని ప్రకటించడంతో.. ఆరు జిల్లాలతో కలిపి ఫ్రాంటియర్ నాగాలాండ్ టెరిటరీ( %ఖీమీ%) ఏర్పాటు చేయాలని ఈఎన్‌పీవో పోరాటం చేస్తుంది. మొత్తం ఆరు గిరిజన సంఘాలు కలిసి ఈఎన్‌పీవోను ఏర్పాటు చేశాయి. ఇక, ఈఎన్‌పీవో ప్రత్యేక రాష్ట్ర హోదా %-% ఫ్రాంటియర్ నాగాలాండ్ %-% 2010 నుంచి డిమాండ్ చేస్తోంది. మోన్, ట్యూన్‌సాంగ్, లాంగ్‌లెంగ్, కిఫిర్, షామటోర్, నోక్లాక్ అనే ఆరు జిల్లాలతో కూడిన తమ ప్రాంతం అన్ని రంగాలలో నిర్లక్ష్యం చేయబడిందని వారు పేర్కొంటున్నారు. 60 మంది సభ్యులున్న నాగాలాండ్ అసెంబ్లీలో ఈఎన్‌పీవో ప్రాంతంలో 20 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి.

## గత ఎలక్షన్లలో ప్రజలు కాంగ్రెస్‌ని తిరస్కరించారు

- వద్దని చెప్పినా వాళ్లు మళ్లీ వస్తున్నారు
- ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు

**నేటి ఫోకస్ న్యూస్, అమ్రోహా-ఏప్రిల్19:**

కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ, సమాజ్ వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్‌పై ప్రధాని నరేంద్ర మోదీ పలు వ్యాఖ్యలు చేశారు. గత ఎలక్షన్ల లో ప్రజలు వారిని తిరస్కరించినా.. వారు మళ్లీ తమకు ఓటు వేయాలంటూ ప్రజల ముందుకు వస్తున్నారంటూ ఆయన అన్నారు. యూపీలోని అమ్రోహాలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతిపక్షాలు బీజేపీపై దాడి చేసి.. బంధుప్రీతి, అవినీతి, బుజ్జగింపుల బుట్టను మోస్తున్నాయని మోదీ ఆరోపించారు. ప్రజలు తమ పార్టీవైపే ఉన్నారంటూ ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అయోధ్య రామమందిర ప్రాణప్రతిష్ట ఆహ్వానాన్ని తిరస్కరించినందుకు సమాద్ వాదీ పార్టీ, కాంగ్రెస్ పై మోదీ విమర్శలు గుప్పించారు. ఇటీవల రాహుల్ గాంధీ, అఖిలేష్ యాదవ్ ప్రెస్ కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసి, పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ కేవలం 150 సీట్లు మాత్రమే గెలుచుకుంటుందని వారు అన్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ స్ట్రాంగ్ అయ్యిందని, అదేవిధంగా తమతో కలిసి పోటీ చేస్తున్న పార్టీలు కూడా ఆయా రాష్ట్రాల్లో బలంగా ఉన్నాయన్నారు. ఖచ్చితంగా అత్యధికంగా సీట్లు గెలుచుకుంటామని ఆయన అన్నారు. అయితే, యూపీలో మొత్తం 63 స్థానాల్లో సమాజ్ వాదీ పార్టీ తమ అభ్యర్థులను బరిలోకి దింపింది. ఇటు కాంగ్రెస్ పార్టీ 17 మంది అభ్యర్థులను బరిలోకి దింపింది. అయితే, గత పార్లమెంటు ఎలక్షన్లలో కూడా సమాద్ వాదీ పార్టీ, కాంగ్రెస్ కలిసి పోటీ చేశాయి. అయితే, ఎక్కువ సీట్లు సాధించలేకపోయాయి. ప్రస్తుత యూపీ సీఎం యోగి ఆధిత్యనాథ్ కూడా ఎంపీగా పోటీ చేసి గెలిచారు. ఆ తరువాత అసెంబ్లీ ఎలక్షన్స్ అనంతరం ఆయనను ముఖ్యమంత్రిగా బీజేపీ ఎంపిక చేసిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో ఇద్దరు యువరాజుల జంట సంచరిస్తోందని, తమ సినిమా షూటింగ్ జరుగుతోందని ప్రధాని మోడీ అన్నారు. ఈరోజు తొలి విడత పోలింగ్ జరుగుతోందని ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభలో ప్రసంగించారు. ప్రజాస్వామ్యంలో అతిపెద్ద వేడుకకు ఇది పెద్ద రోజు. రాజ్యాంగం కల్పించిన ఈ హక్కును ఓటర్లందరూ వినియోగించుకోవాలని కోరుతున్నాను. ముఖ్యంగా మొదటిసారి ఓటు వేయబోతున్న మన యువత ఈ అవకాశాన్ని వదులుకోవద్దని, తప్పకుండా ఓటు వేయాలని కోరారు. 2024 లోక్‌సభ ఎన్నికలు దేశ భవిష్యత్తుకు సంబంధించిన ఎన్నికలు అని ప్రధాని అన్నారు. ఈ ఎన్నికల్లో మీ ప్రతి ఓటు భారతదేశ భవితవ్యాన్ని నిర్ధారిస్తుంది. గ్రామాలు, పేదల కోసం బీజేపీ పెద్ద దృక్పథంతో, పెద్ద లక్ష్యాలతో ముందుకు సాగుతోంది. కానీ ఇండియా కూటమిలోని ప్రజల శక్తి అంతా గ్రామాలను, గ్రామీణ ప్రాంతాలను వెనుకబడి ఉండేలా చేస్తుంది.

## ఎవరు ఎవరితో టచ్‌లో ఉన్నారో తెలుతుంది

- ఓపిక పడితే అన్నీ బయటకు వస్తాయి
- కాంగ్రెస్‌లో అంతా తోపులేని, ..ఏమీ చేయలేరని వ్యాఖ్య
- బిజెపి గ్రాఫ్ పడిపోవడంతో మోడీకి నిద్ర పట్టడం లేదు
- కెసిఆర్ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించిన జగ్గారెడ్డి



**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-ఏప్రిల్19:**

కసిఆర్ బయటకు వస్తే మా అస్త్రాలు మేం బయటికి తీస్తామని కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి అన్నారు. కెసిఆర్ ఏం చేసినా ఈ ప్రభుత్వానికి ఏమీ కాదన్నారు. బిఆర్‌ఎస్ లో ముగ్గురు, బజెపిలో ఇద్దరు మాత్రమే లీడర్లని జగ్గారెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీలో లీడర్లకు కొదవ లేదన్నారు. కేసీఆర్ కామెంట్లపై జగ్గారెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. శుక్రవారం నాడు గాంధీ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... కేసీఆర్ బయటకు వస్తే తమ అస్త్రాలు తాము బయటకి తీస్తామన్నారు. రేవంత్ రెడ్డి తోపు, భట్టి విక్రమార్క ఇంకో రకం తోపు, ఉత్తమ్ బ్రిలియంట్, కోమటిరెడ్డి బ్రదర్స్ ఇద్దరూ తోపే.. పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రేణుక చౌదరి, జీవన్ రెడ్డి, వీహెచ్ తోపులు... పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు తోపులేనని అన్నారు. కాంగ్రెస్‌లో అందరూ తోపులేనని చెప్పారు. కేసీఆర్ ఏం చేసినా తమకు ఏం కాదన్నారు. బీఆర్‌ఎస్‌లో ముగ్గురు, బీజేపీలో ఇద్దరు మాత్రమే లీడర్లని చెప్పారు. కాంగ్రెస్‌లో లీడర్లకు కొదవ లేదన్నారు. తాము పాండవులమని.. విజయం తమవైపే ఉంటుందని చెప్పారు. బిజెపి గ్రాఫ్ పడిపోవడంతో ప్రధాని మోడీ, అమిత్ షాకు నిద్ర పట్టడంలేదన్నారు. బిఆర్‌ఎస్ అధినేత కెసిఆర్ తమతో 20 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు టచ్ లో ఉన్నారని చేసిన వ్యాఖ్యలపై జగ్గారెడ్డి తీవ్రంగా స్పందించారు. కెసిఆర్ మాటలకు ఆగస్టులో సమాధానం చెప్తామని వెల్లడించారు. ఎవరి ఎమ్మెల్యేలు ఎవరితో టచ్ లో ఉన్నారో త్వరలో తెలుస్తోందన్నారు. బీజేపీ నేతలు తాము దేశభక్తులమంటూ డబ్బా కొట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. అసలైన దేశభక్తులు రాహుల్ గాంధీ కుటుంబమేనని చెప్పారు. రాహుల్ గాంధీకి డబ్బా కొట్టుకోవాల్సిన అవసరం లేదన్నారు. డూప్లికేట్ బీజేపీ నేతలు డబ్బా కొట్టుకుంటున్నారని విమర్శించారు. బీజేపీ నేతలు గ్రాఫిక్స్ హీరోలని సెటైర్లు గుప్పించారు. ఇప్పుడు వస్తున్న సినిమాల్లో పస లేదని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వంపై ఏఐసీసీకి పూర్తి నమ్మకం ఉందని తెలిపారు. కేసీఆర్ ఏం మాట్లాడినా తమ వ్యూహం తమకు ఉందన్నారు. తాము చాలా అలెర్ట్‌గా ఉన్నామన్నారు. కేసీఆర్ మైండ్ గేమ్ ఆడుతున్నాడని.. ఆయన మాటలని ప్రజలు సీరియస్ గా తీసుకోవడం లేదని చెప్పారు. తమకు ఎప్పటికప్పుడు సమాచారం వస్తుందన్నారు. ÷శివంత్ రెడ్డి అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారని చెప్పారు. కేసీఆర్ మాటలకు ఆగస్టులో సమాధానం చెబుతామని మందలించారు. తమ ఎమ్మెల్యేలు కేసీఆర్‌కి టచ్‌లో ఉన్నారా? బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌తో టచ్‌లో ఉన్నారా అనేది ఎంపీ ఎన్నికలు అయ్యాక తెలుస్తుందన్నారు. ప్రభుత్వం కూలిపోతుందని కేసీఆర్ ఏ ఆలోచనతో అన్నారో ఆయనకే తెలియాలన్నారు. కేసీఆర్ ఏం చేసినా దాన్ని ఎలా తిప్పికొట్టాలో తమకు తెలుసునని జగ్గారెడ్డి అన్నారు.

## రాష్ట్రంలో నామినేషన్ల సందడి

- తొలి రోజునుంచే మొదలైన నామినేషన్లు
- కుప్పంలో బాబు తరపున భువనేశ్వరి నామినేషన్

**నేటి ఫోకస్ న్యూస్, అమరావతి-ఏప్రిల్19:**

రాష్ట్రంలో నామినేషన్ల సందడి కొనసాగుతోంది. తొలిరోజే పలువురు నామినేషన్లు దాఖలు చేశారు. శుక్రవారం చంద్రబాబు తరపున ఆయన భార్య కుప్పంలో నామినేషన్ వేశారు. రాష్ట్రంలోని ని 25 పార్లమెంటు స్థానాలకు, 175 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైంది. ఈ మేరకు గురువారం ఉదయం 11 గంటలకు నోటిఫికేషన్ విడుదల కాగానే రాష్ట్రంలో నామినేషన్ల పక్రియ మొదలైంది. ఈ నెల 25 వరకు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసుకునే అవకాశం ఉంది. 26న నామినేషన్ల స్క్రూటినీ వుంటుందని, అనంతరం పోటీలో వున్నవారితో తుది జాబితా విడుదల చేస్తామని ష్ట ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్‌కుమార్ పేర్కొన్నారు. ఈ నెల 29 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంటుందన్నారు. మే 13న పోలింగు ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు వుంటుందన్నారు. రాష్ట్రంలోని సీనియర్ అధికారులైన సిఎస్, డిజిపిలతోపాటు ఇతరులపై రాజకీయ పార్టీల నుంచి వచ్చిన ఫిర్యాదులను కేంద్ర ఎన్నికల సంఘానికి నివేదించామని మీనా తెలిపారు. అక్కడ్నుంచి ఆదేశాలు రావాల్సి వుందన్నారు. విజయవాడలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై జరిగిన రాయి దాడి ఘటనలో నిందితులను అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టారని తెలిపారు. ఈ అంశంపై రోజువారీ నివేదికను తెప్పిస్తున్నామని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపైనా పోలీసు ప్రత్యేక పరిశీలకులు త్వరలోనే ఇసికి నివేదిక ఇస్తారని, ఆ తర్వాత తదుపరి చర్యలు ఉంటాయని అన్నారు. అలాగే విఐపిలు ప్రచార కార్యక్రమాలకు వెళ్లిన ప్పుడు భద్రతా చర్యలకు ఎలాంటి అవాంతరాలు కలగ కుండా పర్యవేక్షిం చేందుకు ప్రత్యేక భద్రతా దళాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఏజెన్సీ నియోజకవర్గాలైన అరకు, పాడేరు, రంపచోడవరం నియోజకవర్గాల్లో ఉదయం 7 నుంచి సాయంత్రం 4 గంటల వరకు, పాలకొండ, కురుపాం, సాలూరు నియోజకవర్గాల్లో సాయంత్రం 5 గంటల వరకు పోలింగు జరగనుందని సిఇఒ ఎంకె మీనా తెలిపారు. జూన్ 4న కౌంటింగు వుంటుందని, 6వ తేదీతో రాష్ట్రంలో ఎన్నికల పక్రియ ముగుస్తుందని పేర్కొన్నారు. పోటీ చేసే అభ్యర్థుల ఖర్చులకు సంబంధించి పార్లమెంటుకు అయితే రూ.95 లక్షలు, అసెంబ్లీ నియోజకవర్గానికి అయితే రూ.40 లక్షలకు మించకూడదని చెప్పారు. కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్రానికి జనరల్ అబ్జర్వర్, పోలీస్ అబ్జర్వర్, ఖర్చు అబ్జర్వర్లుగా ముగ్గురు ప్రత్యేక అబ్జర్వర్లను నియమించిందన్నారు. రాష్ట్రంలో ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు జనరల్, ఖర్చుల పరిశీలకులతోపాటు ఈ దఫా ప్రత్యేకంగా పోలీస్ అబ్జర్వర్లను కూడా నియమించిందని తెలిపారు. 85 ఏళ్లు దాటిన వారికి ఇంటి నుండే ఓటు హక్కును వినియోగించుకునేలా, పోలింగ్ పక్రియలో పాల్గొనే ఉద్యోగులు, అత్యవసర సర్వీసుల్లో పనిచేసేవారు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటున్నామని న్నారు. కేంద్ర పోలీస్ బలగాలు కాకుండా మొత్తం 5,26,010 మంది ఉద్యోగులు ఈ ఎన్నికల పక్రియలో పాల్గొంటున్నారని తెలిపారు. ÷ూష్ట్ర వ్యాప్తంగా 30,111 పోలింగ్ స్టేషన్‌లను సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించామని, అందులో 12,459 పోలింగ్ కేంద్రాలను తీవ్ర సమస్యాత్మకమైనవిగా గుర్తించామని సిఇఒ తెలిపారు. ఇప్పటి వరకు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో కేవలం లోపల మాత్రమే వెబ్ క్యాస్టింగ్ జరిగేదని, ఈ ఎన్నికల నుంచి క్యూలైన్‌తో పాటు బయట పరిసరాలను వీడియోలు తీసేలా రెండో కెమెరాను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇప్పటి వరకూ రాష్ట్రంలో 44,163 మంది వలంటీర్లు రాజీనామా చేశారని, 1,017 మందిని విధుల్లోంచి తప్పించామని తెలిపారు.

# రిలీజ్‌కు ముందే పుష్ప ది రూల్-2 రికార్డులు

'పుష్ప-2 ది రూల్' సినిమా కోసం ప్రేక్షకలోకం ఏ విధంగా ఎదురు చూస్తుందో తెలియంది కాదు. 'పుష్ప ది రైజ్' తో ప్రపంచ సినీ ప్రేమికులను అలరించిన ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ . 'పుష్ప 2 ది రూల్'తో నిజంగా రూల్ చేస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించి వినబడుతోన్న బిజినెస్ వార్తలు చూస్తుంటే.. ఇది కదా రూల్ అంటే.. అని అల్లు అర్జున్ ఫ్యాన్స్ కాలర్ ఎగరేస్తున్నారు. రీసెంట్‌గా అల్లు అర్జున్ బర్త్‌డేని పురస్కరించుకుని విడుదల చేసిన టీజర్ రికార్డులు క్రియేట్ చేసి యూట్యూబ్‌లో ట్రెండ్‌సెట్టర్‌గా నిలిస్తే.. తాజాగా ఈ చిత్ర డిజిటల్ రైట్స్ ఆల్ టైమ్ రికార్డ్ ధరకు అమ్ముడైనట్లుగా పరిశ్రమవర్గాల్లో టాక్ నడుస్తోంది.

ఇప్పటికే 'పుష్ప2 ది రూల్' సినిమా నార్త్ ఇండియా డిస్ట్రిబ్యూషన్ రైట్స్‌ను రికార్డు స్థాయిలో రూ. 200 కోట్లకు అనిల్ తడాని సొంతం చేసుకున్నట్లుగా తెలుస్తుండగా.. ఇప్పుడు డిజిటల్ రైట్స్‌ను నెట్‌ఫ్లిక్స్ సంస్థ రూ.250కోట్ల వరకు కోట్ చేసినట్లుగా సినీ సర్కిల్స్‌లో ఓ వార్త వైరల్ అవుతోంది. ఇది నిజమే అయితే మాత్రం అల్లు అర్జున్ ఆల్ టైమ్ రికార్డ్ సాధించినట్టే. ఇంతకు ముందు రూ. 170 కోట్లతో ఆర్‌ఆర్‌ఆర్ సినిమా పేరు మీద ఈ రికార్డ్ ఉంది. ఆ రికార్డును చెరిపేస్తూ.. 'పుష్ప 2 ది రూల్' అన్ని భాషలకు కలిపి డిజిటల్ రైట్స్ రూ. 300 కోట్ల వరకు వెళ్లే అవకాశం ఉన్నట్లుగా టాక్ వినబడుతోంది. దీంతో.. ఇదొక్కటి చాలు.. పుష్పరాజ్ రూల్, రూలింగ్‌పై ఎలాంటి క్రేజ్ ఉందో చెప్పడానికి.. అనేలా ఫ్యాన్స్ సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తుండటం విశేషం. ఐకాన్‌స్టార్ నటన, బ్రిలియంట్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వ ప్రతిభ, మైత్రీ నిర్మాణ విలువలు, దేవిశ్రీ ప్రసాద్ మ్యూజిక్.. ఇలా ప్రతీది 'పుష్ప' సినిమాను ప్రపంచానికి చేరవేశాయి. 2024 ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పుష్పరాజ్ ఆడే గంగమ్మ జాతర కోసం.. సినీ ప్రపంచమే వెయిట్ చేస్తుందంటే.. అస్సలు ఆశ్చర్యపోవాల్సిన అవసరమే లేదు. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన పనులన్నీ శరవేగంగా జరుగుతున్నట్లు గా రీసెంట్‌గానే మేకర్స్ ప్రకటించారు.




# అభినవ్ గోమఠం..

## మై డియర్ దొంగ





ఈ నగరానికి ఏమైంది ఫేమ్ అభినవ్ గోమటం హీరోగా నటిస్తోన్న లేటెస్ట్ మూవీ మై డియర్ దొంగ సర్వజ్ఞ కుమార్ డైరెక్ట్ చేస్తోన్న ఈ మూవీ ఆహా ఓటీటీలో రిలీజ్ కాబోతోంది. రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ గా రాబోతున్న మై డియర్ దొంగలో అభినవ్ గోమటంకి జోడీగా శాలిని కొండెపూడి హీరోయిన్‌గా నటించింది. ఈ మూవీ రేపటి నుంచి స్ట్రీమింగ్ కానుంది. తాజాగా ఈ మూవీ నుంచి ట్రైలర్ రిలీజ్ చేశారు మేకర్స్.ఇంట్లోకి వచ్చిన దొంగ దొంగతనం చేస్తూ ఓ అమ్మాయికి దొరికితే వాడి కష్టాలు చెప్పి ఆ అమ్మాయికి ఫ్రెండ్‌గా ఎలా మారాడు ఆ తర్వాత ఏం జరిగింది అనేది సరికొత్త కాన్సెప్ట్‌తో.. ఫన్నీగా ఉండబోతున్నట్టు చూపించారు. మై డియర్ దొంగ సినిమా మొత్తం అభినవ్ కామెడితో కడుపుబ్బా నవ్వించబోతున్నాడని ట్రైలర్‌ను చూస్తే అర్ధమవుతోంది.అమ్మ బాబోయ్.. దొంగోడు!మీ నవ్వులు దోచేందుకు 'ట్రైలర్' తో వచ్చాడు అనే ట్యాగ్‌తో రిలీజ్ చేసిన ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకుంది. ఇప్పటివరకు ప్రేక్షకులు అడవి దొంగ విన్నారు.టక్కరి దొంగ విన్నారు.జేబు దొంగ విన్నారు.కానీ మై డియర్ దొంగ ఎవరో తెలియాలంటే.. రేపు ఆహా ఓటీటీలో రిలీజ్ అవుతోన్న.. మై డియర్ దొంగ సినిమా చూడాల్సిందే అంటూ ట్యాగ్ ఇచ్చారు. దీంతో ప్రేక్షకులు అభినవ్ గోమటం చేసే సరదా సన్నివేశాలు ఎలా ఉండబోతున్నాయో అని ఆసక్తిగా ఉన్నారు. అన్నపూర్ణ స్టూడియోస్ సంస్థ ప్రజెంటర్‌గా వ్యవహరిస్తోన్న ఈ సినిమాను మహేశ్వర్ రెడ్డి నిర్మించాడు.అజయ్ అరసాడా మ్యూజిక్ అందిస్తున్న ఈ చిత్రాన్ని..డైరెక్ట్‌గా ఆహా ఒరిజినల్ మై డియర్ దొంగను రూపొందించినట్లు సమాచారం.

# రాజాసాబ్

## చిత్రీకరణ ఆలస్యం

అగ్ర నటుడు ప్రభాస్ చాలా సినిమాలతో చాలా బిజీగా వున్నారు. ఒకపక్క 'కల్కి 2898ఏడి' ముగింపు దశలో వుంది ఆ సినిమాకోసమని విదేశాలకు కూడా వెళ్లి వచ్చారు, ఇంకోపక్క 'సలార్ 2' షూటింగ్ కూడా చెయ్యాలి. ఈ రెండు సినిమాలు ఇలా ఉంటే ఇంకో సినిమా 'ది రాజా సాబ్' సినిమా కూడా చిత్రీకరణ ఎప్పుడో మొదలైంది. ఈ సినిమాకి మారుతి దర్శకుడు, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాతలు. జనవరిలో ఈ సినిమా నుండి ప్రభాస్ మొదటి చిత్రాన్ని కూడా విడుదల చేసిన సంగతి కూడా తెలిసిందే. ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తున్న సంగతి అందరికీ తెలిసిన విషయమే. అయితే ఇప్పుడు ఈ సినిమా చిత్రీకరణ చాలా నత్త నడకగా సాగుతోందని పరిశ్రమలో టాక్ నడుస్తోంది. ఎందుకంటే సంజయ్ దత్ ఒకరోజు చిత్రీకరణలో పాల్గొంటే ఇంకో రోజు తనకి వొంట్లో బాగోలేదని చిత్రీకరణకు రావటం లేదని తెలుస్తోంది. అదీ కాకుండా సంజయ్ దత్‌కి సహాయకులుగా చాలామంది వున్నారని, వాళ్లందరికీ కూడా నిర్మాణ సంస్థ నుండే జీతాలు వెళతాయని అంటున్నారు. అందువలన అతను సరిగ్గా రాకపోవటంతో చిత్రీకరణకు అయ్యే ఖర్చు చాలా వృధా అవుతోందని, దీనివలన ఈ సినిమా బ్జడెట్ విపరీతంగా పెరిగిపోతోందని కూడా పరిశ్రమలో అనుకుంటున్నారు. సంజయ్ దత్ కి అత్యధిక పారితోషికంతో పాటు, అతను హైదాబారాబాదు నుండి ముంబై, మళ్ళీ తిరుగు ప్రయాణానికి ప్రత్యేక విమానం అతని కోసమని తీసుకున్నారని, దీనివల్ల కూడా ఈ సినిమా బ్జడెట్ ఎక్కువయిందని పరిశ్రమలో ఊహాగానాలు నడుస్తున్నాయి. దర్శకుడు మారుతి కూడా సంజయ్ దత్ ఎప్పుడు చిత్రీకరణకు వస్తారా అని ఎదురుచూడటంతోటే సరిపోతోందని అనుకుంటున్నారు. ఇలా అయితే ఈ సినిమా చిత్రీకరణ ఎప్పుడు పూర్తవుతుందో కూడా నిర్వాహకులు అర్థం కాకుండా పోతోందని అంటున్నారు. ఈ సినిమాలో నిధి అగర్వాల్, మాళవిక మోహన్, రిద్ధి కుమార్‌లు కథానాయకులుగా నటిస్తున్నట్టుగా తెలుస్తోంది. ప్రభాస్ మొదటిసారిగా ఒక హర్రర్ సినిమాలో నటిస్తున్నట్టుగా తెలుస్తోంది. ఈ సినిమా నేపథ్యం హర్రర్ కామెడీ అని అంటున్నారు.




# కబీర్‌సింగ్‌లో నటించి తప్పు చేశా..: ఆదిల్

## ఆ రోల్ ఇచ్చి తప్పు చేశానన్న దర్శకుడు

'కబీర్‌సింగ్'లో కాలేజీ డీన్ పాత్ర పోషించిన బాలీవుడ్ సీనియర్ నటుడు అదిల్ హుస్సేన్‌పై దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన్ని తన చిత్రంలోకి తీసుకున్నందుకు బాధగా ఉందన్నారు. ఈమేరకు ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. దాదాపు ఐదేళ్ల క్రితం విడుదలైన సినిమాలో నటించిన నటుడిపై సందీప్ ఎందుకు ఇప్పుడు ఆగ్రహం వ్యక్తంచేశారంటే.. అదిల్ హుస్సేన్ ఇటీవల ఓ ఇంటర్వ్యూ లో పాల్గొన్నారు. 'కబీర్ సింగ్'ను ఉద్దేశించి షాకింగ్ కామెంట్స్ చేశారు. 'ఇప్పటివరకూ నా సినీ కెరీర్‌లో 'ఎందుకు నటించానా?' అని ఫీలైన చిత్రం ఒక్కటే. అదే 'కబీర్ సింగ్'. అందులో కాలేజీ డీన్‌గా వర్క్ చేశా. ఎన్నిసార్లు నో చెప్పినా.. ఒకేఒక్క రోజు షూట్‌కు రమ్మని అడిగారు. పెద్ద మొత్తంలో పారితోషికం ఇవ్వడానికి కూడా సిద్ధమయ్యారు. దాంతో వెళ్లి చెప్పిన సీన్ యాక్ట్ చేసి వచ్చేశా. ఆ సీన్ మంచిగా అనిపించింది. సినిమా కూడా అలాగే ఉంటుందని భావించా. విడుదలయ్యాక ఆ సినిమా చూసి.. 'ఇలాంటి చిత్రంలో ఎందుకు నటించానా? అని ఇబ్బందికరంగా ఫీలయ్యా. స్నేహితుడితో కలిసి సినిమా చూడ్డానికి వెళ్లిన నేను మధ్యలోనే బయటకు వచ్చేశా. ఆ సినిమా చూడమని నా భార్యకు కూడా చెప్పలేదు. ఒకవేళ ఆమె కనుక చూసి ఉంటే నన్ను తిట్టేది అని చెప్పారు. తాజాగా ఈ వ్యాఖ్యలు సందీప్ దృష్టికి వచ్చాయి. దీనిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు గొప్పగా భావించి నటించిన 30 చిత్రాలతో రాని గుర్తింపు.. ఎందుకు నటించానా? అని ఫీలవుతున్న ఈ ఒక్క బ్లాక్‌బస్టర్‌తో మీ సొంతమైంది. నటనపై అభిరుచి కంటే దురాశ ఎక్కువగా ఉన్న మిమ్మల్ని నా సినిమాలోకి తీసుకున్నందుకు ఇప్పుడు బాధ పడుతున్నా. ఇకపై మీరంత సిగ్గుపడకుండా ఉండేలా నేను చేస్తా. ఆ సినిమాలో మీ స్థానాన్ని ఏఐ సాయంతో ఫిల్ చేస్తా' అని ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు.



